# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

శుక్రవారం 14, జులై 2023 8 పేజీలు


## సి.ఎం.ఆర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లాలో సి.ఎం.ఆర్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజస్వ మండల అధికారులు, జిల్లా అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

2లో..

# బ
## డి సంచులా..
## స్తాలా....?

2 లో..

### బరువే బరువు.. భారంగా చదువు
### బ్యాగు బరువుతో ఆరోగ్యానికి దెబ్బ



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** ఆడుతూ.. పాడుతూ గడపాల్సిన బాల్యం పుస్తకాల బరువుతో భారంగా మారుతోంది. బ్యాగు నిండా పుస్తకాల మోతతో చిన్నారులు అల్లాడిపోతున్నారు. తమ సామర్థ్యానికి మించిన బరువును మోయలేక వారి నడుములు ఒంగిపోతున్నాయి. ఇక రెండు, మూడు అంతస్థులలోని తరగతి గదులలోకి వెళ్లాలంటే విద్యార్థులకు నరకమే. పుస్తక భారంతో విద్యార్థి శారీరక ఎదుగుదల ప్రమాదంలో పడుతున్నా ప్రభుత్వాలకు మాత్రం పట్టడం లేదు. పుస్తకాల బరువు విద్యార్థి శరీర బరువులో 10శాతానికి మించకూడదని చిల్డ్రన్స్ స్కూల్‌బ్యాగ్ యాక్ట్-2006 చెపుతున్నా రెట్టింపు (100శాతంపైగా) బరువుతో విద్యార్థుల నడ్డి విరిగిపోతుంది. నర్సరీ, ఎల్‌కెజి, యుకేజి విద్యార్థులు అసలు పుస్తకాలే మోయవద్దని చట్టం చెపుతున్నా పట్టించుకున్న నాథుడే లేదు.

రేపటి నుంచి లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకం

## చెక్కుల పంపిణీ ప్రారంభం



2 లో..

### ముందుగా గుర్తించబడిన 15 కులవృత్తుల వారికి ప్రాధాన్యం
### దరఖాస్తుల పరిశీలన 18వ తేదీలోపు పూర్తి చేయాలి
### రాష్ట్ర పౌరసరఫరాల, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమాలకర్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు ఈ నెల 15వ తేదీన చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.






## కేజీవీల్‌తో రోడ్డుపై ట్రాక్టర్లను నడపవద్దు

### జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్



2 లో..

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం, పల్లెల్లో, పట్టణాల్లో నాణ్యమైన రోడ్లను వేశారు. కానీ అట్టి రోడ్లపై కేజీవీల్ ట్రాక్టర్లను నడపడం వల్ల ఎన్నో సంవత్సరాలు ఉండాల్సిన రోడ్లు కొన్ని సంవత్సరాల్లోనే పాడవుతున్నాయని జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ అన్నారు. దీనివల్ల ప్రజాధనం వృధా అవడంతోపాటు రోడ్లు పాడవడం జరుగుతుందన్నారు.

# రేపటి నుంచి లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకం చెక్కుల పంపిణీ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...




గురువారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారులతో లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల, వెనుకబిన తరగతుల సంక్షేమ శాక మంత్రి మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 300 మంది లబ్దిదారులకు 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకం యెక్కుల పంపిణీకి సిద్దంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5.28 లక్షల దరఖాస్తులు అందాయని, పరిశీలన ప్రక్రియలో 1.48 లక్షల దరఖాస్తులను పరిశీలించాల్సి ఉందని, 18వ తేదీలోగా పూర్తిచేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. పథకం లబ్ది పొందిన లబ్దిదారులు సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో ఆ నియోజకవర్గ శాసనసభ్యుల చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని, జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులను కార్యక్రమానికి ఆహ్వానించాలని తెలిపారు. పంపిణీ తేదీలను నిర్ణయించాలని తెలిపారు. శాసనసభ్యుల సూచన మేరకు పంపిణీ తేదీలను నిర్ణయించాలని తెలిపారు. కులవృత్తులను ప్రోత్సాహించే విధంగా ప్రభుత్వం వృత్తుల వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తర్వాత దశావారీగా అమలు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలోని నియోజకవర్గాల శాసనసభ్యుల సమన్వయంతో లబ్దిదారులను ఎంపిక చేస్తున్నామని, ఈ నెల 15వ తేదీన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి పూర్తిస్థాఇయిలో చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు,



# బడి సంచులా.. బస్తాలా....?

మొదటి పేజీ తరువాయి

అసలే బ్యాగు బరువు, పైగా రెండు, మూడు అంతస్థులలో తరగతి. దీంతో విదా ్యర్థులు తంటాలు పడాలి ్సవస్తోంది. పాఠశాల విద్యాశాఖ నిర్వహించిన సర్వేలో విద్యార్థుల ఉన్న పుస్తకాలు తూచారు. ప్రాధమిక పాఠశాలల్లో పరిశీలిస్తే పుస్తకాల సంచి బరువు 1,5 కిలోల నుండి 8.5 కిలోలకు మించలేదని తేల్చారు. ప్రస్తుతం యుకెజిచదివే విద్యార్థి 14 కిలోలు ఉంటే, అతని స్కూల్ బ్యాగ్ బరువే 3.5కిలోలకుపైగా ఉంటుందని విద్యాశా ఖ అంచనా వేసింది. 3వ తరగతి విద్యార్థి బరువు 22 కిలోలు ఉంటే అతని పుస్తకాలు బరువు 8 కిలోలకు పైగా ఉంటుంది. ఇక 35 కిలోల బరువు ఉండే 7వ తరగతి విద్యార్థి పుస్తకాల బరువు 10కిలోలకు పైగా ఉంటోంది.

**- చట్టం ఏం చెబుతుందంటే..**

నర్సరీ, ఎల్‌కెజి, యూకేజి విద్యార్థులు స్కూల్ బా ్యగ్ మోయకూడదు. ఇతర తరగతులవారు విద్యార్థి శరీర బరువు కంటే స్కూల్ బ్యాగ్ బరువు 10శాతానికి మించి ఉండకూడదు. స్కూల్ బ్యాగ్ బరువు, రోజువారీ తెచ్చుకోవలసిన పుస్తకాలపై శాస్త్రీయ అంచనాతో పాఠశాలలు తల్లిద ం ్రడులకు మార్గదర్శకాలివ్వాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు పుస్తకాలను స్కూల్‌లోనే దాచుకునేందుకు లాకర్ల ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి. ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యాలే విద్యార్థుల పుస్తకాలను స్కూల్‌లో పెట్టుకునేందుకు (రోజు అవసరం లేనివి ఇంటికి తీసుకెళ్లి మోసుకు రావడం తగ్గించేందుకు) ప్రతి విద్యార్థికి లాకర్లు, డెస్ ్కలు ఏరా ్పటు చేయాలి. వీటిని ఏరా ్పటు చేయకపోయినా, నిబంధనలు పాటించకపోయినా ఆయా స్కూళ్లపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి. రూ.3లక్షల వరకు జరిమా నాలు విధించవచ్చు. నిబందనలు పాటించకపోతే గుర్తింపును రద్దు చేయవచ్చు.

**- బ్యాగు బరువుతో ఆరోగ్యానికి దెబ్బ...**

విదా ్యర్థి బ్యాగు బరువు అధికంగా ఉంటే శరీర ఎదుగుదల దెబ్బతింటుంది. ఎముకలు, కండరాల పెరుగుదలపై ప్రభావం పడుతుంది. మెడ, భుజాలు, వెన్నుపూస పైభాగం, కిందిభాగం దెబ్బతిని వెన్నునొప్పి వస్తుంది. భుజాలు ముందుకు వంగిపోవడంతోపాటు కిందకు ఒంగిపోతాయి. వెన్నెముక ఒంగిపోయి శ్వాస సరిగా పీల్చుకోలేని పరిస్థితి వస్తుందని, ఆయాసం పెరుగుతుందని వైద్యులు చెపుతున్నారు.

# సి.ఎం.ఆర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగదా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైస్ మిల్లర్లకు కేటాయించిన సి.ఎం.ఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సి.ఎం.ఆర్ ప్రక్రియ వేగవంతం చేసే దిశగా ఆయా మండల తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలని ప్రతి రైస్ మిల్ 18 గంటలు పనిచేసే విధంగా చూడాలని, లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా తహసిల్దార్లు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి రోజు కనీసం 70 శాతం కంటే మిల్లులను తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములలో నివాసం ఏర్పాటు చేసుకున్న వారికి జీవో నెంబర్ 58, 59 ద్వారా సింగరేణి భూములలో నివాసం ఏర్పాటు చేసుకునా జీవిస్తున్న వారికి జీవో నెంబర్ 76 ద్వారా యాజమాన్య హక్కు కల్పిస్తూ ప్రభుత్వం భూముల క్రమబద్ధికరణ చేస్తుందని, ఈ క్రమంలో జిల్లాలోని అర్హులైన లబ్దిదారులకు ఆయా సంబంధిత బకాయి ఉనన రుసుములు చెల్లించేలా అవగాహన కల్పించి వసూలు చేయాలని, రుసుము చెల్లించేందుకు నిరాకరించినట్లయితే సంబంధిత అభ్యర్థులు భూములలో ఉన్న కట్టడాలను కూల్చివేసేందుకు నిబంధనల మేరకు చేపట్టాలని తెలిపారు. 2023 లో అందిన దరఖాస్తులను పరిశీంచేందుకు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, బృంద సభ్యులకు తగిన శిక్షణ అందించి క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలాంటి భూసమస్యలు లేకుండా అసలైన పట్టాదారులకు భూములు క్రమబద్దీకరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ధరణి పోర్టల్‌లో వచ్చిన దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్క రించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. టి.ఎం.33,జి.ఎల్.ఎం. ద్వారా అందిన దరఖాస్తులను రికార్డుల పరంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయి నివేదిక రూపొందించి అందజేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్లు డి.మధుసూదన్ నాయక్, బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు , శ్యామల దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తహసిల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కేజీవీల్‌తో రోడ్డుపై

# ట్రాక్టర్లను నడపవద్దు

మొదటి పేజీ తరువాయి...

కావున ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఎవరూ కూడా కేజీవీల్‌లు డైరెక్ట్‌గా రోడ్డుపై తిప్పరాదని, దానికి సేఫ్టీ లింకు పట్టీలు లేదా రబ్బరు తొడుగులు వేసిగాని ట్యారీలపై పెట్టుకుని తరలించాలని, ఒకవేళ డైరెక్ట్‌గా రోడ్డుపై నడిపినట్లయితే ట్రాక్టర్‌సీజ్ చేస్తామని, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ తెలిపారు. నిర్మల్ రూరల్, మామడ, లక్ష్మణచాంద, సోన్, దిలావర్‌పూర్, పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదైన సందర్భంగా కేసులకు గురై అమూల్యమైన సమయాన్ని, ధనాన్ని నష్టపోవద్దని విజ్ఞప్తి చేశారు.



## ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రతి ఇంటికి సంక్షేమ పలాలు అందిస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు.గురువారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 3,4,5 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం,బూత్ కమిటి నియామకల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అద్యక్షుడు మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థాయిలో ఎన్నికలో విజయం సాధించడం జరిగిందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో పార్టీ శ్రేణులు ఇంటింటి బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని తెలియాజేయాలని అన్నారు. అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను అందజేసేల చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతు బీమా, రైతు బందు, నేతన్న భీమా,కళ్యాణ లక్ష్మి, కేసిఆర్‌కిట్, అమ్మఒడి, న్యూట్రిషన్ల కిట్లు బతుకమ్మ చీరలు వంటి సంక్షేమ పథకాలు దేశంలో ఏ ప్రభుత్వం అందజేయడం లేదని ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో టిఎస్‌పిటిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, గడ్డం నర్సయ్య, నాయకులు బొల్లి రామ్మోన్, మామిడాల కృష్ణ, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, దేవదాస్, అరుణ, వనజ, సత్తార్, మ్యాన రవి, భూమయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై 2 వేల మందితో వేములవాడలో ధర్నా

**- బిఆర్ఎస్ పార్టీ రైతుల పార్టీ**

**- వ్యవసాయం దండగ నుండి పండుగ చేసిన కేసీఆర్**

**- ఉచిత నిరంత విద్యుత్ కేసీఆర్ రైతులకు ఇచ్చిన హక్కు**

**- శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు**



**వేములవాడ, ప్రభాతవార్త :** ఉచిత కరెంటుపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటిఆర్ పిలుపు మేరకు గురువారం శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు ఆధ్వర్యంలో తిప్పాపూర్ బ్రిడ్జి వద్ద 2 వేల మందితో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాకముందు తీవ్రమైన సంక్షోభంలో వ్యవసాయం ఉండి, దుబాయ్, మస్కట్, బొంబాయిలాంటి దేశాలకు, రాష్ట్రాలకు వలసపోయిన పరిస్థితి నుండి మూడు పంటలకు సాగునీరు అందించి వ్యవసాయాన్ని పండుగ చేసింది ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. 2014 కంటే ముందు మీ పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ఒక్క ఎకరాకు కూడా కొత్త ఆయకట్టు ఇవ్వలేదని, 52 వేల ఎకరాలకు సాగునీరు అందించిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమైతే కాంగ్రెస్ నాయకులు వైయస్సార్ పేరు చెబుతున్నారన్నారు. ఇదే విషయంపై మంత్రి హరీష్‌రావు సవాల్ విసిరితే ఇప్పటికీ మీ నాయకులు జవాబు ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతులందరూ కూడా సుభిక్షంగా ఉన్న సమయంలో మూడు గంటల కరెంటు సరిపోతుందనడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రాజు, సెస్ చైర్మన్ చిక్కాలర ఆమారావు, టెక్స్‌టైల్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జగిత్యాల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్‌పై నిరసనల హోరు

## కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్మల్‌లో నిరసనలు తులిసిప బీఆర్ఎస్ శ్రేణులు

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

వ్యవసాయానికి 3 గంటల కరెంటు సరిపోతుందని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశానుసారం గురువారం బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి మయూరి హోటల్, వివేకానంద చౌరస్తా వరకు పాదయాత్ర చేసి వివేక్‌చౌక్ నందు రోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాతతెలంగాణలో రైతులకు సీఎం కేసీఆర్ అండగా నిలిస్తే కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతుల పొట్టకొట్టేందుకు చూస్తుందని మండిపడ్డారు. ఉచిత విద్యుత్‌పై రేవంత్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. రేవంత్‌రెడ్డి కూడా ఉచిత కరెంటు వద్దంటున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశానికి అన్నంపెట్టే అన్నదాతలు అంటే కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి కండ్లమంటేనని ధ్వజమెత్తారు. మొన్న ధరణి వద్దన్నారని, ఇప్పుడేమో ఉచిత కరెంటు వద్దని కాంగ్రెస్ రైతుల వ్యతిరేకపార్టీ అని నిరూపించుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అవసరమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామ పొలిమేరల వరకు తరిమికొట్టాలని వారు పిలుపునిచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రైతన్నలు కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడం ఖాయమన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజానీకం ఆశీస్సులతో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని, కేసీఆర్ మళ్లీ సీఎంగా ముచ్చటగా మూడోసారి, నిర్మల్ నియోజకవర్గంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్‌ఈశ్వర్, పట్టణ అధ్యక్షులు మారుగొండ రాము, పిఎ నాలం శ్రీనివాస్, హజ్ కమిటి సభ్యులు నజీరొద్దిన్, డి.శ్రీనివాస్, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ శ్రీకాంత్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షులు అప్పాల వంశీ, జాగృతి జిల్లా అధ్యక్షులు లక్ష్మణచారి, కౌన్సిలర్లు, కో ఆప్షన్, నిర్మల్ పట్టణ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.





# సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

## ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి

**సారంగాపూర్, ప్రభాతవార్త :**

సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం రోజున అధికారులతో సమావేశంలో పారిశుద్యం, తాగునీరు వంటి వాటిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంటి చుట్టుపక్కల మురికినీరు నిలువ ఉండకుండా చూడాలని పేర్కొన్నారు. మలేరియా, డయేరియా, డెంగ్యూ, వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువ ఉంటాయి. కావున ఒక్క కేసు కూడా నమోదు కాకుండా సిబ్బందిని పనిచేయాలని అన్నారు. వ్యాదులపై వైద్యులు సూచనలు, సలహాలు తెలియజేయాలన్నారు. మురికి కాలువలు, రోడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని, చెత్తాచెదారం డంపింగ్‌యార్డుకు తరలించాలని, తాగునీటి పైపులు లీకేజీలు కాకుండా చూడాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# చెక్‌పోస్టును పరిశీలించిన అటవీ అధికారులు




**కడెం, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని పాండ్వాపూర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న అటవీ చెక్‌పోస్టు పనులను కడెం ఎఫ్ఆర్వో అనితతో కలిసి జిల్లా అటవీశాఖ అధికారి సునీల్ హెరావత్ పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ సునీల్ హెరావత్ మాట్లాడుతూ అడవుల రక్షణకు వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. నిర్మాణ పనులను వేగవంతం గా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో సిద్ధార్థ, ఎఫ్‌బివో హలీమ్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శించిన రామారావుపటేల్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

బాసర మండలంలోని లాబ్ధి గ్రామానికి చెందిన షిందె దత్తాద్రి పటేల్ తండ్రి ఆనంద్‌రావు పటేల్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో వారి కుటుంబ సభ్యులను రామారావు పటేల్ పరామర్శించారు. వారి మరణం పట్ల తీవ్ర ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వీరితోపాటు యాదవ్‌రావు పటేల్, శిందే దత్తహరి, పీరాజీ, శివాజీ, ఈర్బా పటేల్, లింగురాం, శేషురావు సిందే, వెంకట్, సాయినాథ్, రమేష్, సందీప్ పటేల్ తదితరులు ఉన్నారు.




# సెల్‌పాయింట్ ప్రారంభించిన ఎమ్మెల్యే రేఖానాయక్

**కడెం, ప్రభాతవార్త :**

కడెం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన మండల మైనార్టీ నాయకులు ఎస్‌కె హైమద్ కుమారుడు ఫరూక్ సెల్‌పాయింట్‌ను ఖానాపూర్ ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేఖానాయక్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటి వినియోగదారులకు తనచేతుల మీదుగా మొబైల్‌ఫోన్‌ను అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారివెంట మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త



# మద్యం అతనికి వినోదం

## తాగుడికి అతడు బానిస

## మద్యం తాగి డ్రైవింగ్ చేసిన అతడు.. ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్నాడు

## ఇంటి పెద్దను బలిగొన్నాడు.. ఒక కుటుంబాన్ని అనాథను చేశాడు

## చివరికి కటకటాలపాలయ్యాడు




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం రాచాపూర్ గ్రామం తెనుగు కులానికి చెందిన జడ రాజేశ్వర్ తండ్రి ముత్తన్న వృత్తి వ్యవసాయం కావడంతో ఎప్పటిలాగే ఉదయం లేచి రాచాపూర్ నుంచి వ్యవసాయ పనుల నిమిత్తం పొట్టపెల్లి గ్రామం వైపు వెళ్తున్నాడు. మరోవైపు అరిసెల నరేష్, తండ్రి వెంకటేష్ పద్మశాలి కులానికి చెందిన అతను తన అన్న అరిసెల రాకేష్‌కడు చెందిన టెంట్ హౌస్‌లో అతని అన్నకు చెందిన అశోక లీల్యాండ్ వాహనం బి.నంబర్. టిఎస్21 టి 0424 ను నడుపుతాడు. అతనికి మద్యం తాగే అలవాటు కలదు. రోజులాగే పనిలో భాగంగా ఈనెల 12న ఉదయం 6 గంటల సమయంలో శాంతినగర్ , నిర్మల్‌లో డెకొరేషన్ పనిమీద వెళ్తూ, అతని ఇంట్లో దాచుకున్న మద్యం తాగి లక్ష్మణచాంద నుంచి నిర్మల్‌కి బయలుదేరారు. ఉదయం రాచాపూర్ గ్రామ శివారుకు చేరుకోగా జడ రాజేశ్వర్ నడుచుకుంటూ ఎదురుగా వస్తున్నాడు. నరేష్ మద్యం మత్తులో వేగం తెలియక వాహనాన్ని నడుపుతుండగా అది అదుపుతప్పి రాంగ్‌రూట్లో వెళ్లి జడ రాజేశ్వర్‌ను ఢీకొట్టింది. అతనికి బలమైన రక్తగాయాలు అయ్యాయి. ఎవరూ చూడలేదని, అదే అదునుగా భావించి వాహనం ఆపకుండా పారిపోయాడు. తీవ్ర గాయాలతో జడ రాజేశ్వర్, నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలోపే చనిపోయాడు. మరోవైపు ఇవాళ నేరం చేసిన వాహనంతో పాటు ఎటైనా పారిపోదామని నింధితుడు పోలీసులకు చిక్కాడు. అతనికి బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్ష నిర్వహించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని, నింధితున్ని అరెస్ట్‌చేసి పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

# బీజేపీని ఆశీర్వదించండి

## దేవునిగూడెంలో ఇంటింటికి బీజేపీ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఆశీర్వదించాలని ఆదిలాబాద్ మాజీ ఎంపి రాథోడ్ రమేష్ పేర్కొన్నారు. గురువారం దస్తురాబాద్ మండలంలోని దేవునిగూడెం గ్రామంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా గడప గడపకు రమేష్ రాథోడ్ తిరుగుతూ కేసీఆర్ అవినీతి పాలనకు ప్రజలను చైతన్యపరిచారు. నరేంద్రమోడీ సర్కార్ అమలుచేస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేవారు. ఈ కార్యక్రమంలో దస్తురాబాద్ బీజేపీ అధ్యక్షులు కొడిమెల లక్ష్మణ్, పీఏసీఎస్ డైరెక్టర్ చుంచు వెంకన్న, మాజీ సర్పంచ్‌లు గాజర్ల రాజేశం, హన్మగౌడ్, మాజీ ఎంపిటిసి దోనగంటి స్వామి, బీజేపీ మంలడ ఉపాధ్యక్షులు రాముగౌడ్, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి దాసరి వెంకటరమణ, బీజేపీ నాయకులు సత్యం గౌడ్, తిరుపతి, రఘు, బరిగెల గంగాదర్, భద్రం నాయక్, నారాయణ, గుజ్జుల రాజేంధర్, బంగారి కిషన్, అరుణ్ సాయి తదితరులు పాల్గొన్నారు.



కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# షీటీం సేవలపై విద్యార్థులకు అవగాహన

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*




కాగజ్‌నగర్ మండలంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గురువారం షీటీం సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం ఆధ్వర్యంలో షీటీం సేవల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. షీటీం పనితీరు. షీటీం సేవలపై మహిళల అక్రమ రవాణా, మహిళల హెల్ప్‌డెస్క్, బాల కార్మికులు,బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేధింపులు, లింగ సమానత్వం, తదితర వాటి గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు, మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 8712670565 కాల్ చేయాలన్నారు. మహిళల భద్రతకే షీటీం పనిచేస్తుందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం సిబ్బంది రమా, సునిత ,ప్రధానోపాధ్యాయుల నాగేశ్వర్‌రావు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమా దరఖాస్తుల స్వీకరణ

*దహెగాం ,ప్రభాతవార్త :*

దహెగాం మండలంలోని చిన్నరాస్పల్లి, ఇంట్యాల గ్రామాలలో గురువారం ఏఈఓలు సుస్మిత, లక్ష్మిలు రైతుల నుండి రైతుభీమా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఈఓలు మాట్లాడుతూ ఇప్పటి వరకు రైతు భీమా దరఖాస్తు చేసుకొని రైతులు అందరూ రైతు భీమా దరకాస్తు చేసుకోవాలని అన్నారు. పట్టాదారు మరణిస్తే నామినికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు రావడం జరుగుతుందని అన్నారు. జూన్ 18వ తేదీ వరకు డిజిటల్ సైన్ అయిన కొత్త పట్టాదారు రైతు బీమాకి అర్ములు అని, రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఇదివరకే రైతు భీమా చేసుకున్న రైతులు ఆధార్ కార్డులో ఏమైనా మార్పులు ఉన్న, నామిని పేరు మార్చులనుకున్న క్లస్టర్ ఏఈఓలను సంప్రదించాలని కోరారు. అర్హులైన



రైతులు రైతు భీమా ఫారంతో పాటు పట్టా పాస్‌బుక్, ఆధార్‌కార్డు, నామిని ధార్‌కార్డు జిరాక్స్ ప్రతులతో స్వయంగా పట్టాదారు ఏఈఓలను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## కండ్లకు గంతలు కట్టుకొని నిరసన

*దహెగాం ,ప్రభాతవార్త :*



దహెగాం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు ఈ రోజు 8వ రోజు సమ్మె సందర్భంగా కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా కనులు తెరిచి చూడాలని మా యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని మండల అధ్యక్షుడు సందా రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రాజ్‌కుమార్, గ్రామ పంచాయతీ కార్మికులు మారుతి, దామాజి, వెంకటేష్, అరుణ్, సాయి, తదితరు పాల్గొన్నారు.

## కేదార్‌నాథ్ నుండి తీసుకువచ్చిన ఆలయ నమూనాను ఎమ్మెల్యే కోనేరు కోనప్పకి బహూకరించిన వీరాభిమాని

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*



వారం రోజుల క్రితం కిర్మరే తరుణ్ ఉత్తరఖాండ్ రాష్ట్రంలోని పుణ్యక్షేత్రమైన కేదార్‌నాథ్ ఆలయంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మరోసారి విజయం సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహించిడం జరిగింది. గురు వారం కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సిర్పూర్ మండల హుడ్కిలి గ్రామానికి చెందిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వీరాభి మాని కిర్మరే తరుణ్ కొనప్పకి కేదార్ నాథ్ నుంచి తీసుకువచ్చిన ఆలయ నమూనాను బహూకరించి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా కోనేరు కోనప్ప తరుణ్‌ని ఆశీర్వదించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*సిర్పూర్ (టి),ప్రభాతవార్త :*



సిర్పూర్ (టి) మండలంలని భూపాలపట్నం గ్రామానికి చెందిన బిక్కు 15 రోజుల క్రితం పిడుగుపాటుకు గురై మృతిచెందిన కుటుంబానికి పోలీసులు మీకోసం అని భరోసా నిచ్చారు. సీఐ సాధిక్ పాషా, ఎస్ఐ దీకొండ రమేష్ గౌడ్,గురువారం రోజున భూపాలపట్నం గ్రామానికి వెళ్లి కుటుంబానికి 50 కేజీల బియ్యం , నిత్యవసర సరుకులు రూ. 5 వేలు నగదు అందజేశారు. మృతి చెందిన బాధిత కుటుంబానికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు. పోలీసులు స్పందించిన తీరును సిర్పూర్ మండల ప్రజలు వారికి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ సాదిక్‌పాషా, ఎస్ఐ దీకొండ రమేష్, సిబ్బంది శంకర్, శ్రీనివాస్, విజయ్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

*నిడమనూరు, జూలై 13 ప్రభాతవార్త*

మిల్లర్లు సీఎంఆర్ కింద బియ్యం డెలివరీని వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సూచించారు. గురువారం మండలంలోని రాఘవ సాయి మిల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో సీఎంఆర్ కింద ఖరీఫ్, రబీ సీజన్లలో డెలివరీ చేస్తున్నారని వాటిని మరింత వేగవంతం చేయాలని కోరారు. అదే విధంగా డిఎస్‌వో వెంకటేశ్వర్లు, డిఎం నాగేశ్వరరావులు మండలంలో హరికృష్ణ రైస్ మిల్లును పరిశీలించారు. అక్కడ లోడ్ అవుతున్న సిఎంఆర్ బియ్యం నాణ్యతను పరిశీలించారు. వారి వెంట జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి, తాలూకా ఉపాధ్యక్షుడు చేకూరు సూర్యనారాయణ, కార్యదర్శి బాలకృష్ణ, మిల్లర్లు పేరయ్య, ప్రసాద్, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాంటేషన్ తనిఖీ

*దహెగాం ,ప్రభాతవార్త :*




దహెగాం మండలంలోని కొంచవెల్లి గ్రామ పంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్లాంటేషను గురువారం ఎఫ్ఆర్ఓ అప్పల కొండ తనిఖీ చేశ్వారు. దానితో పాటు చంద్రపెల్లి, మొత్తమ్, ఖర్జీ గ్రామాలలోని ప్లాంటేషన్‌లను తనిఖీ చేశారు. ప్లాంటేషన్ పద్ధతులను కూలీలకు వివరించారు. ప్లాంటేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని జాగ్రత్తగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఎఫ్ఆర్ఓతో పాటు డిప్యూటి ఆర్‌వో శ్రీధరాచారి, ఎఫ్ఎస్‌లోలు సతీష్, రవి, బాబు, ఎఫ్‌బీఓలు మధుకర్, సద్దాంలు ఉన్నారు.

## రైతు భీమా దరఖాస్తులు స్వీకరణ

*సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త :*

సిర్పూర్ (టి) మండల కేంద్రంలో గురువారం రోజున వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి మధులత రైతులు రైతు భీమా కొరకు దరకాస్తు చేసుకోవాలని ప్రజలు ద్వారా తెలిపారు. 18 జూన్ లోపు రైతులు కొత్తగా వచ్చిన పాసుబుక్స్ రైఉతుల రైతు భీమాకు అర్హులని తెలిపారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలలోపు రైతులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. రైతు భీమా దరకాస్తు ఫారంతో పాటు పట్టా పాస్‌బుక్ పట్టాదారు ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలతో క్లస్టర్ ఏఈఓలకు అందజేయాలని అన్నారు.

## రైతు వ్యతిరేక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

*సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త :*



సిర్పూర్ (టి) మండల కేంద్రంలో గురువారం రోజున బస్టాండ్ కూడిలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను రైతులు దహనం చేశారు. రైతులు మాట్లాడుతూ టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫఱాపై చేసిన వ్యాఖ్యలు సరి అయినవి కావని అన్నారు. రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుకారాం, మండల కోఆప్షన్ సభ్యులు కిషోర్ హుస్సేన్, కిజర్ హుస్సేన్, ఇఫాత్ హుస్సేన్, కిషోర్ , అఖిల్, చొక్కారాం, ఉమాజి, మారుతి, రైతులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*మర్రిగూడ, జూలై 13 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మ ర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. గత రెండు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నుండి మర్రిగూడకు వస్తున్న క్రమంలో ఈద శ్రీను(45) రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తీవ్ర గాయాలపాలు కావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో స్పందించిన పోలీసులు క్షతగాత్రుడిని మాల్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అంతదించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. సదరు విషయాన్ని మృతుని సోదరుడు కాశీ మర్రిగూడ పోలీసులకు అందజేశారు.

ఆదిలాబాద్ వార్త

# కాంగ్రెస్ పార్టీ రైతులకు క్షమాపణ చెప్పాలి

**- ఎమ్మెల్యే జోగురామన్న, రాథోడ్ బాపురావు**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
సీఎం కేసీఆర్ రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా ఔర్ ఏక్ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో స్ఫూర్తినిస్తా ఉంటే.. అదే కిసాన్ రైతుల పట్ల రేవంత్‌రెడ్డి విషం చిమ్మడం ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తున్నారని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. కష్టపడే రైతుల పట్ల కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కనీస కనికరం లేకుండా రైతులకు ఉచిత కరెంట్ అవసరమా అంటూ ఏద్దేవా చేసే మాట్లాడడాన్ని నిరసిస్తూ గురువారం బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే జోగురామన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కాంగ్రెస్ రైతుల పట్ల చేస్తున్న కుట్ర పూరిత చర్యలను వివరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఉరితీసి జాతీయ రహదారిపై దహనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తొత్తుగా వ్యవహరిసూతన అదే తరహా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులను అవమానించి మాట్లాడడం జరుగుతుందన్నారు. రేవంత్‌రెడ్డి మనసులోని మాటను తనకు తానే బయట పెట్టుకొని అడ్డంగా దొరికిపోయాడన్నారు. రైతులను అవమానించినందుకు కాంగ్రెస్ పార్టీ భారత దేశ రైతులకు క్షమాపణ చెప్పేంత వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ ఉధృతం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రౌతు మనోహర్, వైస్ చైర్మన్ జహిర్ రంజాని, పట్టణ అధ్యక్షులు అజయ్, బోథ్ అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్, రైతు సమన్వయ అధ్యక్షులు రోకండ్ల రమేశ్, మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భారత్

**- డాక్టర్ నయనతా**



**జైనథ్, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు రోజుల పాటు జైనథ్ మండల స్కూల్ టీచర్స్‌కి ఆయుష్మాన్ భారత్‌ను పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం కార్యక్రమం గురించి శిక్షణ ఇస్తున్నట్లు జైనథ్ మడల పీహెచ్‌సీ డాక్టర్ నయనతా తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సాజిద్‌ఖాన్**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షాజిద్‌ఖాన్ అన్నారు. తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో గురువారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్యాణం రాజేశ్వర్ ఆధ్వర్యంలో జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, బోథ్ నియోజక వర్గ నాయకులు నరేష్ జాదవ్, ఆడే గజేందర్, డాక్టర్ వన్నెల అశోక్, దౌలత్, వైసీపీ మాదవ్; ఎంపీటీసీలు కమలాకర్, రమేశ్‌రెడ్డి, వెంకన్న, సోమన్న, సర్పంచులు రఘు, గంగారాం, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాష్‌రావు, అశోక్, రఫీక్, గణేష్, పోశెట్టి, పూర్ణచంద్, కిష్టారెడ్డి, శ్రీనివాస్, ప్రఫుల్‌రెడ్డి, దేవిదాస్, మాజీ సర్పంచులు నర్సిములు, విఠల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండలంలోని శంక్రపూర్ గ్రామానికి చెందిన ఆడే సురేష్‌కి ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చారు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ వారి ఇంటికి వెళ్లి కలిసి పరామర్శించారు. అనంతరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## శ్మశానవాటిక అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ఆదిలాబాద్ పట్టణంలోని హిందూ శ్మశాన వాటికలో రెండు కోట్ల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మున్సిపల్ అధికారులతో కలిసి పనులను పర్యవేక్షించారు. శ్మశాన వాటికలోనని వెల్కమ్ అర్చ్ పనులకు పరిశీలించారు. అలాగే పూర్తయినటువంటి వాటర్ ట్యాంక్‌తో పాటు ప్రహారీ గోడలు ఇతర పనులను పర్యవేక్షించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరగా పూర్తి చేసి అందుకు తగ్గ సూచనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధికారులు అరుణ్, తిరుపతి, కదిల్ పాల్గొన్నారు.



## ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

**-బిజేపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్**



**నస్పూర్, ప్రభాతవార్త**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని లక్ష్మీ టాకిస్ చౌరస్తాలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని బిజేపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ అన్నారు. ఈ మేరకు హిందూ సంఘాల నాయకులతో కలిసి గురువారం నస్పూర్ పట్టణంలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెరబెల్లి రఘునాథ్ మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని గత రెండు సంవత్సరాలుగా కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. హిందువుల ఆరాధ్య దైవంగా కొలిచే ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు అనుమతులు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బిజేపి పట్టణ అధ్యక్షుడు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, కర్ణకంటి రవి, మునిమంద రమేష్, బోయిని హరికృష్ణ, సత్రం రమేష్, ఈర్ల సదానందం, పానుగంటి మధు, ముదాం మల్లేష్, పట్టి వెంకట కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారుల, ఉద్యోగుల, పిల్లలకు ఐదు శాతం రిజర్వేషన్



**మందమర్రి, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రామగుండంలో ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజ్(సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైనెన్స్)లో సింగరేణికి ప్రత్యేకించి 5శాతం రిజర్వేషన్ కోట కింద 7 సీట్లు పొందడం కొసం సింగరేణి ఉద్యోగుల, అధికారుల పిల్లలు ఈ నెల 14వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. రామగుండంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజికి సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైనెన్స్ అని పేరు పెట్టడంతో పాటు ఆ కళాశాలలో 5శాతం సీట్లను సింగరేణి పిల్లలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జివో.నెంబర్ 75ను ఈ నెల 4వ తేదీన విడుదల చేసిందని, ఈ సదవకాశాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచే పొందవచ్చని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి ప్రకటించినట్లు తెలియజేశారు. ఐదు శాతం రిజర్వేషన్ కింద సింగరేణి కార్మికుల పిల్లలకు ఏడు సీట్లు లభిస్తాయని, ఈ సీట్లను జాతీయ స్థాయి నీట్ (నేషనల్ ఎలిజిబిలిటి కం ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షలో వచ్చిన ర్యాంకు ఆధారంగా ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. ఈ ఈసట్ల కోసం దరఖాస్తు చేయదలచుకున్న సింగరేణి ఉద్యోగుల పిల్లలు వారి తల్లి లేదా తండ్రి పని చేస్తున్న గని లేదా విభాగం అధిపతుల నుంచి నిర్దేశిత నమూనాలో ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని సమర్పించాలన్నారు. సోమవారం దీనిపై సింగరేణి హెచ్.ఆర్.డి.శాఖ వారు ఒక సర్క్యులర్ విడుదల చేశారని తెలిపారు. వైద్య విద్య చేపట్టాలనుకునే సింగరేణి పిల్లలకు ఇది గొప్ప అవకాశం అని ఆయన పేర్కొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ నూతన కార్యవర్గానికి అభినందనలు



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ఆదిలాబాద్‌జిల్లా విశ్వహిందూ పరిషత్ నూతన కార్యవర్గానికి అభినందనలు బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ అధ్యక్ష, కార్య దర్శులు నారాయణ, కృష్ణలను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ హిందూ ధర్మ పరిరక్షణలో విశ్వహిందూ పరిషత్ భాగస్వామ్యం ఎంతో ఉందన్నారు. సమాజంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా హిందూ ధర్మాన్ని నిలబెట్టడంలో విశ్వహిందూ పరిషత్ ముందుంద ొనానరు. ఆదిలాబాద్ పట్టణంలో విశ్వహిందూ పరిషత్ పరిషత్ హిందూ సమాజానికి సేవలు అందిస్తుందని అన్నారు. నూతన కార్యవర్గం సమర్థవంతంగా పని చేస్తూ మరింత ముందుకు వెళ్తుందన్నారు . ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు దినేష్ మటోలియా, జ్యోతిరెడ్డి, ముకుంద్, ఆకుల ప్రవీణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను చిన్నచూపు చేస్తున్న ప్రభుత్వం

**-బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి**



**జైనథ్, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను, వసతి గృహాలను చిన్న చూపు చేస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలోని గురువారం పలు ప్రభుత్వ పాఠశాలలను, వసతి గృహాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, పాఠశాలలో వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తోందన్నారు. పాఠశాలల ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇంకా పూర్తి స్థాయిలో పుస్తకాలు, దుస్తులు పంపిణీ జరగలేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెకు దిగడంతో విద్యార్థులు ఇంటి నుంచి తెచ్చుకొని తింటున్నారని, ఇకనైనా ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అశోక్‌రెడ్డి, శివయ్య, క్రాంతికుమార్ ఉన్నారు.

# స్వీపర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో గత 25,30 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న స్వీపర్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం వారితో వెట్టిచాకిరి చేయిస్తుందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. స్వీపర్లకు కనీస వేతనం చెల్లించకుండా వారికి రూ.3000, 4000 రూపాయలు చెల్లిస్తూ వారి శ్రమను దోపిడి చేస్తూ వారితో వెట్టిచాకిరి చేయిస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం మరి గతంలో తెలంగాణ వస్తే కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి, కొన్ని ప్రభుత్వ సంస్థల నుంచి ఆ కాంట్రాక్టు ఉద్యోగులను పీకేసిన ఘనత ఈ దౌర్భాగ్యపు కేసీఆర్ ప్రభుత్వానిది అని ఎద్దేవచేశారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్ల న్యాయమైన డిమాండ్లనఉ సీఎం కేసీఆర్ తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సాదం అరవింద్, పట్టణ ఇంచార్జి గాదె విలాస్, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు వొడిసెల అర్జున్, మాజీ కౌన్సిలర్ భూపతిఇరెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్, రాహుల్, విఠల్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ కొండాజి శ్రావణ్‌తో పాటు స్వీపర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కారోబారే, పారిశుద్ధ్య కార్మికులకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ

**-డా॥రాజా రమేష్**



**మందమర్రి, ప్రభాతవార్త**
గురువారం మందమర్రి మండలం ఎంపిడివో ఆఫీస్ ముందు గ్రామ పంచాయతీ కారోబారే పరిశుద్ధ కార్మికులు 8 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు చెన్నూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు డా॥ రాజా రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కదారి జీవన్ కుమార్ మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని పి.ఆర్‌సి నిర్ణయించిన మినిమం బేసిక్ వేతనం 19000/- చెల్లించాలని విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణిస్తే 10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వమే ఇవ్వాలని, జివో నెం.51 సవరించి, మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలిన కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, జిల్లా అధికార ప్రతినిధి వడ్లాల శ్రీను, మాజీ సర్పంచ్ తిరుపతి, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పాప, వడ్లాల బాపు, అమిరుద్దీన్, మాస్ సంతోష్, సురేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**రాయపర్తి, జులై 13, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని తీర్మాలాయపల్లి, మైలారం కొండూరు గ్రామాలలోని సబ్ స్టేషన్ వద్ద రైతులకు ఉచిత విద్యుత్ రద్దు చేయాలని వాఖ్యలకు నిరసగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్‌ఎస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతులకు మూడు గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్ పార్టీని బొందపెడుదాం, కేసిఆర్ రైతు రాజ్యాన్ని కొనసాగిస్తాం అని నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, బిఆర్‌ఎస్ మండల పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహానాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, కులంపెల్లి పిఎసిఎస్ చైర్మన్ జక్కుల వెంకటరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి నయీమ్, తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, సర్పంచ్‌లు గారె నర్సయ్య, లేతాకుల సుమతియాదవరెడ్డి, కర్ర సరిత రవీందర్‌రెడ్డి, గూడెల్లి శ్రీలత శ్రీనివాస్, చెడుపాక కుమార్, గజావెల్లి అనంతప్రసాద్, ఎంపిటిసి బిల్లా రాధిక, సుభాష్‌రెడ్డి, గాడిపెల్లి వెంకన్న, పార్టీ ముఖ్య నాయకులు ముద్రబోయిన వెంకన్న, చిన్నాల ఉప్పలయ్య, యాదగిరి వనపాక సుధాకర్, చిన్న యాకయ్య, బల్లెం యాదగిరి, సంకినేని ఎల్లస్వామి, పార్టీ ముఖ్య నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పీజీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**



**పరకాల, జులై 13, ప్రభాతవార్త**
గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపిడివో కార్యాలయం వద్ద ఎనిమిదవ రోజు గ్రామపంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో నేతలతో కలిసి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు చాలీచాలనీ వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికులు స్వీపర్‌లకు 15600రూపాయల వేతనం ఇవ్వాలని పంపు ఆపరేటర్లు ఎలక్ట్రీషియన్, డ్రైవర్, కారోబార్, బిల్ కలెక్టర్లకు 19500 రూపాయల వేతనం ఇవ్వాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు ఉన్నాయని వీనిటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రమాదము జరిగితే మరణించిన కుటుంబానికి పదిలక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఈ హామీలను నెరవేర్చేవరకు సమ్మె చేస్తున్న సిబ్బందికి బిజెపి మద్దతు ఇస్తుందని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి న్యాయబద్ధమైన కోరికలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్‌లాల్, స్థానిక కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, బలబద్ర రాజు మంద రమేశ్వర్, ఆర్‌పి. సంగీత తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



**కడెం, ప్రభాతవార్త :**
ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. గురువారం మధ్యాహ్నం నిర్మల్ జిల్లా కడెం మండలంలోని అంబారిపేట్ గ్రామంలో నిర్వహిస్తున్న మల్లన్న స్వామి బోనాల పండుగ ఉత్సవాలలో ఎమ్మెల్యే రేఖానాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం వరకు మల్లన్న బోనం తలపై ఎత్తుకుని ఆలయంలో బోనాలు నైవేద్యాన్ని సమర్పించి ఎమ్మెల్యే ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి, లచ్చన్న, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ గుప్త పలువురు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం

**నస్పూర్, ప్రభాతవార్త**
శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, జూట్ బ్యాగ్ మేకింగ్ వృత్తి శిక్షణ కోర్సులు బోధించుటకు అర్హులైన శిక్షకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం(పర్సనల్) అరవింద రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు దరఖాస్తుతో పాటు సంబంధిత అర్హత సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్‌సైజ్ ఫోటో జత చేసి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఈ నెల 20వ తేదీలోగా అందజేయాలన్నారు.

# వ్యాసరచన పోటీలు

**మందమర్రి, ప్రభాతవార్త**
మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి గురువారం స్థానిక సింగరేణి హైస్కూల్ పిల్లలకి ఆజాద్ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె.పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయిని పాల్గొన్నారు.

# కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 13 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో 13విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి గురువారం తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో కేయూలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 13విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1356మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులు, పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జేఏసీ సెక్రటరీ ఆర్జీప్రసాద్, జేఏసీ కో చైర్మన్‌జరుపుల చందులాల్, డాక్టర్ దామెర భిక్షపతి, డా.ఉషారాణి, డా.శ్రీదేవి, డాక్టర్ నహీదాపర్వీన్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ రవీందర్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ స్వామి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కొమురయ్య, డాక్టర్ సరిత, డాక్టర్ బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 18నుంచి బీఫార్మసీ పరీక్షలు

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 13 ప్రభాతవార్త :**
కేయూ పరిధిలో జరగనున్న బీఫార్మసీ పరీక్షలు ఈనెల 18నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. బిఫార్మసీ 8వ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 18, 20, 23, 25తేదీలలో, ఏడవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 19, 21, 24, 26 తేదీలలో జరుగుతాయని అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సిహెచ్.రాధిక తెలిపారు.

# కమిషనరేట్ పరిధిలో అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశం



-దశాబ్ది ఉత్సవాల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేసిన డీసీపీలకు సన్మానం

-వర్టికల్స్ ఫంక్షనింగ్ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి రామగుండం సిపి రెమా రాజేశ్వరి...



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

రామగుండం పోలీస్ కమిషనర్ పరిధి పెద్దపల్లి మంచిర్యాల జోన్ పరిధిలోని పెద్దపల్లి డిసిపి వైబావ్ గైక్వాడ్ మంచిర్యాల డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్, పోలీస్ అధికారులతో రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశంను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. దశాబ్ది ఉత్సవాలు గౌరవ సిఎం బందోబస్తు పటిష్ట ఏర్పాటు చేసిన పెద్దపల్లి డీసీపీ వైబావ్ గైక్వాడ్, మంచిర్యాల డీసీపీ కేకన్ సుధీర్‌లకు సిపి ప్రశంసాపత్రంతో అభినందించడం జరిగింది. అదేవిధంగా రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో గత రెండు నెలలుగా ఫంక్షనల్ వర్టికల్స్‌లో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి రివార్డు మేళా నిర్వహించారు. ఈ సమావేశంలో సిపి ఈ క్రింది అంశాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. యుఐయు కేసుల డిస్పోజల్, 2018 నుండి 2023 వరకు లాంగ్ పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం పై సమీక్షా ఎస్‌సి, ఎస్‌టి, విమెన్ ఎగనెస్ట్ కేసులు, ఫోక్సో కేసుల, సీనియర్ సిటిజన్ మేయింటనెన్స్ యాక్ట్ కేసుల పరిష్కారం, కన్విక్షన్ నిందితులు నిర్ధోషిగా విడుదలకు పోలీసులకు వ్యతిరేకంగా గౌరవ కోర్ట్‌లో అప్పీల్ పిటిషన్ల పై సమీక్షా ఫంక్షనల్ వర్టికల్స్ వారిగా అధికారుల, సిబ్బంది పనితీరు, వర్టికల్స్ పనితీరు మెరుగుపడాల్సిన వర్టికల్స్ శిక్షణపై సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కమిషన్ పరిధిలో గ్రామల వారీగా సిసి కెమెరాల ఏర్పాటు కెమెరాల పనితీరు పై సమీక్ష ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఆకస్మిక తనిఖీలు ఇ-పెట్టి కేసులు, ఐడి, లిక్కర్ గంజాయి, నకిలీ విత్తనాల అక్రమ రవాణ నిల్వకి సంబంధించిన కేసుల వివరాలు తీసుకుంటున్న చర్యల పై సమీక్షించారు. షీటిమ్‌ల పనితీరు, అవగాహన కార్యక్రమాలు, కౌన్సిలింగ్‌లు, నమోదు చేయబడ్డ కేసులకు సంబంధించి వివరాలపై సమీక్షా ఆపరేషన్ ముస్కాన్ టీంలు చేస్తున్న కార్యక్రమాలు చేపడుతున్న చర్యలు సైబర్ క్రైమ్ కేసుల పురోగతి అవగాహన, శిక్షణ కార్యకాలపాలపై ట్రాపిక్ పోలీస్ వారు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు, కాంటాక్ట్, నాన్ కాంటాక్ట్ ద్వారా వేసిన చలాన్స్ వివరాలు పెండింగ్‌లో ఉన్న చలాన్స్ వివరాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు వివరాలు శిక్ష పడిన కేసుల వివరాలపై కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఇన్సిటిట్యూట్ ఏర్పాటుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్ తెలిసి ఉండాలి ఎస్‌హెచ్ ఓ అధికారి క్రమశిక్షణతో నిబద్ధతతో పనిచేస్తే సిబ్బంది కూడా మంచిగా పనిచేస్తారు. ప్రతి రోజు రోల్ కాల్ నిర్వహించాలి. దాని వలన ప్రతి ఒక్క సిబ్బందితో మాట్లాడి వారు చేస్తున్న డ్యూటీ గురించి ఎవరు ఏ డ్యూటీ చేస్తున్నారు. సిబ్బందికి ఏదైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందితో మాట్లాడి తెలుసుకోవచ్చు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలలో నమ్మకం సెన్సాఫ్ సెక్యూరిటీ కలిగే విధంగా విశబుల్ పోలీసింగ్ ఉండాలి, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామం పట్టణం కాలనీలలో మహిళలలు, చిన్నపిల్లలు, సీనియర్ సిటిజన్స్ సమస్యలపై వారిపై జరుగుతున్న అఘాయిత్యాలపై స్థానిక సమస్యలపై స్థానిక కళాకారులతో అగాహన కార్యక్రమం నిర్వహించాలి. ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించాలి అని అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి గ్రామంలో సుమారు రెండు సిసి కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను అవగాహన పరుస్తూ సిసి కెమెరాల ఏర్పాటుకు మరింత ప్రోత్సహించే విధంగా అందరు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా పెద్దపల్లి జోన్‌లో 270 గ్రామలు, 50 డివిజన్స్‌లో 3629 సిసి కెమెరాలను మంచిర్యాల జోన్‌లో 350 గ్రామాలు, 160 వార్డ్సలో 2623 సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. గంజాయి అక్రమ రవాణా, అమ్మకం పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. రాబోవు ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉన్న సిబ్బందితో సిద్ధంగా ఉండాలి. సిబ్బందికి మానిసకంగా వారిని సన్నద్ధం చేయాలి అన్నారు. సమస్యాత్మక పోలీస్ స్టేషన్‌లను గుర్తించాలి. రూట్ బందోబస్తు ఏర్పాట్లు ముందుగానే పరిశీలించాలని తెలిపారు. గత 6 నెలల్లో పెద్దపల్లి మంచిర్యాల జోన్ల పరిధిలో నమోదైన కేసులు నిందితులకు కోర్టు విధించిన శిక్షల పైన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య పరీక్షలకై బస్టాండ్‌లో గర్భిణుల పడిగాపులు

-8నెలలుగా కొనసాగుతున్న బాగోతం

-దురుసుగా ప్రవర్తిస్తున్న అధికారులు

-పట్టించుకోని, పాలకులు, అధికార యంత్రాంగం



**వేమనపల్లి, ప్రభాతవార్త**

మహిళల కోసం ప్రత్యేకంగా పథకాలు, చట్టాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫలితం లేకుండానే మిగులుతున్నాయి. ముఖ్యంగా గర్భిణీ స్త్రీల కోరకు తెలంగాణ ప్రభుత్వం మాత శిశు సంక్షేమ పథకం ప్రవేశపెట్టి, గొప్పలు చెప్పుకొంటుంది కానీ ఎక్కడ అమలు కావడం లేదు, గర్భం దాల్చిన ప్రతి మహిళ, వారికి పుట్టబోయే బిడ్డ జన్మించే వరకు అవసరమైన జాగ్రత్తలు ఎన్నో తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఆసుపత్రిలో ప్రతి నెలకోసారి వైద్య పరీక్షలు అలాగే వైద్యులు ఇచ్చే మందులు వాడాల్సి ఉంటుంది. అలాంటిది తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన 9 సంవత్సరాలు గడుస్తున్నా మారుమూల ప్రాంతంలో ఉండే ప్రజలకి మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు(ఉమ్మడి ఆదిలాబాద్) మంచిర్యాల జిల్ల వేమనపల్లి మండల కేంద్రమైన గ్రామంలోని గర్భిణీ స్త్రీలు ప్రతి నెలకొసారి వైద్య పరీక్షలు చేసుకునేందుకు జిల్లా కేంద్రంమైన మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాఇస ఉండగా ప్రైవేట్ లేదా ఇతర వాహనాలను ఆశ్రయించి అక్కడికి వెళ్తున్నారు తీరా అక్కడి వైద్యులు మీరిలా ప్రైవేట్ వాహనాల ద్వారా రావాల్సిన అవసరం లేదు. గర్భిణీ స్త్రీల అంటూ ప్రత్యేకంగా మీ సొంత గ్రామలకై ప్రభుత్వం వాహనాన్ని పంపిస్తున్నాం అందులోనే రావాలంటూ వైద్యులు చెపుతున్నారు. ఇది ఇలా ఉంటే ఇక గ్రామీణ ప్రాంతంలో మాత్రం అక్కడి వైద్యులు ఆసుపత్రికి తీసుకెళ్తామంటూ ఆశ కార్మికులతో, గర్భిణీ స్త్రీలకు సమాచారాలు ఇస్తున్నారు. కానీ, తీరా బస్టాండ్ వద్ద కొద్ది వేచి ఉంచి ఆఖరి సమయంలో ఇప్పుడు కాదు, మరోసారి అంటూ తీసుకెళ్తామంటూ తిరిగి వారిని ఇళ్లలోకి పంపిస్తున్నారు. ఇలా గత 8 నెలలుగా ఏ ఒక్కసారి కూడా ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయించిన దాఖలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలలు నిండిన గర్భిణీ స్త్రీల పట్ల, వైద్యులు ఇలా వ్యహరిస్తున్న తీరు వారికి ఏదైనా జరిగితే దీనికి బాధ్యులెవరు... ఈ సమస్యపై వేమనపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు రాజేష్‌కి సమాచారం అందించి"వార్త పత్రిక" వివరణ కోరగా ఆపదలో ఆదుకోవాల్సిన వైద్యుడే ఈ సమస్యపై పత్రికలో ప్రచురిస్తే మరుసటి రోజు గర్భిణీ స్త్రీల కోసం పంపించే వాహనాన్ని కూడా పంపివ్వమంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నాడు. ప్రజలకు సేవలు అందించాల్సిన ఒక వైద్యుడే ఇలా ప్రవర్తించడం పలు విమర్శలకు దారి తీస్తుంది. పై కథనం పై సంబంధిత అధికారులు స్పందించి, ఎలాంటి చర్యలు చేపట్టనున్నారో వేచి చూడాలి..



# దస్తురాబాద్ మండలంలో పర్యటించిన జల్లా కలెక్టర్

**కడెం, ప్రభాతవార్త :**



దస్తురాబాద్ గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, నూతనంగా నిర్మించబడుతున్న ఉన్నత పాఠశాల ఎంఆర్సి భవనాన్ని పరిశీలించి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడుతూ పలు విషయాలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. మున్యాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. అనంతరం గుడిసెల తండాలో పర్యటించి గ్రామంలో వీధులగుండా తిరుగుతూ ప్రజల అవసరాలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో కానీ, విద్యార్థుల చదువుపట్ల గాని నిర్లక్ష్యం వహించరాదని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఈసారి కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచేలా విద్యార్థులను తయారుచేయాలని అన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# నేడు సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్‌లు

**ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :**

కుమ్రం భీం జిల్లాలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర, బాలికల కళాశాలలో పలు గ్రూపులకు ఈనెల 14న ఖాళీగా ఉన్న సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు డిసిఓ బాలరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిసి, బైపిసి, ఎంఇసి, సీఈసి, హెచ్ఈసి గ్రూపులలో మిగిలి ఉన్న ఖాళీలను భర్తీ చేయుటకు సిర్పూర్ (టి) సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ తీసుకొనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 2023-24 విద్యా సంవత్సరం మార్చిలో 10వ తరగతి పాస్ అయిన అభ్యర్థులు మాత్రమే శుక్రవారం ఉదయం సిర్పూర్ (టి) సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల (బాలురు) లో హాజరు కావాలన్నారు. సప్లమెంటరి పాసైన పదో తరగతి విద్యార్థులకు అర్హత లేదన్నారు. స్పాట్ అడ్మిషన్స్ కొరకు విదనఆయర్థులు ఉదయం 9.30 గంటల వరకు కళాశాలకు రావాలని కోరారు.

# మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో భాగ్యనగర్ కాలనీవాసుల చేరిక

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



నిర్మల్ పట్టణం భాగ్యనగర్ కాలనీ 33వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ ఖమ్మం నర్సింలు, సీనియర్ నాయకులు వెంకటరమణ, పసులోటి రవి, పసులోటి మోహన్, పసులోటి నరహరి, పసులోటి సురేంధర్, పసులోటి నర్సింలు, సురేష్, తిరుపతి, శేఖర్, వినోద్, లలిత్ రాజ్, నరేంధర్, నారాయణ, చేని కళ్యాణ్, గోపాల్, ఉదయ్, బాబు, జగన్, రాజు, శ్రీనివాస్, శ్యామ్‌తో పాటు పలువురు నాయకులు వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరినసందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీ అవినీతి, కుటుంబ పాలనను, స్థానిక మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అవినీతి అక్రమాలను అరికట్టేందుకు నిర్మల్‌లో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కలిసికట్టుగా కృషిచేయాలని వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లికార్జున్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్, పట్టణ ఇంచార్జి గాదె విలాస్, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.